www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 16 ఫిబ్రవరి 2023

ప్రొద్దుటూరు కోర్టుకు బండ్ల గణేష్ హాజరు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు కోర్టులో నిర్మాత బండ్ల గణేష్

చెక్కు బౌన్స్ కేసు నిమిత్తం నిర్మాత, నటులు బండ్ల గణేష్ బుధవారం ప్రొద్దుటూరు కోర్టుకు హాజరయ్యారు. గతంలో ప్రొద్దుటూరుకు చెందిన 14 మంది సినీ ఫైనాన్షియర్ల వద్ద నుంచి దాదాపు రూ.10 కోట్ల డబ్బు తీసుకుని తిరిగి చెల్లించకపోవడంతో సదరు వ్యాపారులు ప్రొద్దుటూరు సివిల్ సెషన్స్ కోర్టులో చెక్ బౌన్స్ కేసు వేశారు.. గతంలో కూడా ఇలా మార్లు చెక్ బౌన్స్ కేసులో ఆయన కోర్టుకు హాజరయ్యారు.బండ్ల గణేష్‌పై ప్రొద్దుటూరు లోనే కాక పలు ప్రాంతాల్లో ఈ చెక్ బౌన్స్ కేసులు ఉన్నాయి.

రెండేళ్లల్లో 'ఉక్కు' సాకారం

75 శాతం స్థానికులకే ఉద్యోగాలు
రూ.700 కోట్లతో మౌలిక వసతుల కల్పన
ఫోన్ కాల్ దూరంలో అందుబాటులో ఉంటా
ఉక్కు పరిశ్రమ భూమిపూజలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెల్లడి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/ జమ్మలమడుగు రూరల్

రాబోయే రెండేళ్లల్లో జిల్లా వాసుల ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కల సాకారం అవుతుందని ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.10 గంటల సమయంలో కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లిలో రూ.3,300 కోట్లతో మొదటిదశ ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులను జెఎస్‌డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్‌తో కలిసి చేసిన భూమిపూజ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశ నిర్మాణ పనుల్ని 24 నెలల్లో పూర్తి చేస్తామని, రూ.5000 కోట్లతో రెండవ దశ పనుల్ని ఐదేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. కర్నాటక రాష్ట్రంలోని విజయనగర తరహాలో కడప జిల్లా మహా నగరంగా రూపాంతరం చెందుతుందని ధీమాను వ్యక్తం చేశారు. దేశంలోనే జెఎస్‌డబ్ల్యు గ్రూప్ 1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో 28 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో అగ్రగామిగా నిలిచిందని, ఇటువంటి కంపెనీ చేతిలో కడప జిల్లాలోని ఉక్కు పరిశ్రమను పెట్టామని చెప్పారు. కీ.శే వైఎస్ఆర్ తన హయాంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి జిల్లా రూపురేఖలు మార్చాలని కలలు గన్నా రని, ఆయన మరణానంతరం అధికారంలోకి వచ్చిన పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఆయన బిడ్డ ముఖ్యమంత్రి కావడంతో ఒక్కొక్కటిగా మంచిరోజులు వస్తున్నాయన్నారు. రూ.700 కోట్లతో స్టీల్ ప్లాంట్‌తోపాటు, ఆగ్జిలరీ, ఎకోసిస్టమ్, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పిస్తామన్నారు. 67వ జాతీయ రహదారి 7.5 కి.మీ మేర నాలుగు వరుసల రహదారి అనుసంధానం, ప్రొద్దుటూరు-యర్రగుంట్ల 10 కి.మీ మేర రైల్వేలైన్, గండి కోట జలాశయం నుంచి నీటి సరఫరా, తలమంచిపట్నం నుంచి 22కెవి విద్యుత్ సదుపాయం కల్పించాల్సి ఉందన్నారు. దీంతోపాటు కొప్పర్తి పారి శ్రామికవాడలో ఇఎంసిలో 550 ఎకరాల్లో 10 వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయన్నారు. ఫలితంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. జగనన్న ఇండస్ట్రియల్ హబ్‌లో రూ.1100 కోట్ల పెట్టుబడులతో 11,500 మందికి ఉపాధి అవకాశాలు అందుబాటు లోకి వస్తాయని చెప్పారు. ఇందుకుగానూ 155 ఎకరాల్లో హబ్ అడుగులు వేస్తోం దన్నారు. ఫలితంగా 18 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తత్ఫలితంగా 1.75 లక్షల ఉపాధి అవకాశాలు వస్తాయని తెలి పారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం విదే శాలు, ఇతర ప్రాం తాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పి స్తామన్నారు. ఇందుకు సంబంధించి 75 శాతం స్థాని కులకు ఉద్యోగాల కల్పనకు సంబంధించి చట్టాన్ని తెచ్చామని గుర్తు చేశారు. అనంతరం జిందాల్ గురించి ప్రస్తావిస్తూ ఇక్కడికి మీరొక్కరే వచ్చారని కాదు, గ్రీన్ హైడ్రోజన్, సోలార్‌ప్లాంట్, ఇతర ఆగ్జిలరీ యూనిట్ల ఏర్పాటును దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించామని తెలిపారు. మీకేమైనా సమస్యలు ఎదురైతే ఒక్క ఫోన్ కాల్ చేయాలని, అండగా నిలుస్తామని హామీనిచ్చారు. ఈజ్ ఆఫ్ డూయింగ్, పారిశ్రామిక ర్యాంకింగ్‌లోనూ ముం దంజలో ఉన్నాయని తెలిపారు. 2021-22లో 11.43 శాతం జిడిపితో దేశంలోనే అగ్రగామిగా నిలిచామన్నా రు. అనంతరం పులివెందుల ఫంక్షన్ అనంతరం విజయ వాడకు వెళ్లి పోయారు. అంతకుముందు పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి విజృంభణ కారణంగా 2019 నుంచి ప్రపంచమంతా స్తంభించిపోవడంతో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయ డంలో ఆలస్యమైందన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా రూపురేఖలు మారిపోతాయని తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వెనుకబడిన రాయల సీమకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతో కీ.శే వైఎస్ఆర్ శ్రీకారం చుట్టారని, ఆయన మరణానంతరం అసం పూర్తిగా నిలిచి పోయిం దని చెప్పారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎష్ జగన్‌కు పులివెందుల తర్వాత జమ్మల మడుగు చిరునామాగా మారడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాను పరిశ్రమల ఖిల్లాగా మార్చుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం అం జా ద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకే పాటి అమరనాధరెడ్డి, మేయర్ సురేష్‌బాబు, పరి శ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సిఎం జగన్

నిర్వాసితులను అడ్డుకున్న పోలీసులు

సున్నపురాళ్లపల్లె, పెద్ద దండ్లూరు గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు సిఎం నిర్వహించిన భూమి పూజ ప్రాంతానికి వచ్చేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకో వడంతో వెనుదిరిగారు. ప్రహరీ మధ్య భూమి పూజ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని బాధితులు వాపోయారు. దాదాపు 100 మందికి రూ. 3.75 లక్షలు రావాల్సి ఉందని, తమకు న్యాయం చేయాలని కోరారు.

పి.ఆర్‌కు ఎమ్మెల్సీ హామీ?!

- సిఎంతో గంటపాటు మంతనాలు

ప్రజాశక్తి - కడపప్రతినిధి

మాజీ మంత్రి పి.రామసుబ్బారెడ్డిని ఎమ్మెల్సీ పదవి వరించనుంది. ఈమేరకు బుధవారం జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లిలో ఉక్కు పరిశ్రమ భూమిపూజ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు సమాచారం. కార్యక్రమ అనంతరం పులివెందులకు వెళ్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాజీమంత్రి పిఆర్‌తో గంటపాటు మంతనాలు సాగించినట్లు తెలి సింది. 2019 సార్వత్రిక ఎన్నికల అనంతరం ఆయన టిడిపి నుంచి వైసిపి లో చేరిన సంగతి తెలిసిందే. సుమారు నాలుగేళ్లలో ఎటువంటి పదవి ఆయనకు లభించకపో యినప్పటికీ వైసిపిలోనే కొనసాగుతుండడం గమ నార్హం. ఈనేపథ్యంలో పులివెందులకు చెందిన టిడిపి ఎమ్మెల్సీ బి.టెక్ పదవీ కాలం మార్చి నెలలో ముగియనున్న సంగతి తెలిసిందే. దీంతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కోటా నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి పిఆర్ ఎమ్మెల్సీ పదవి లభించడంతో జమ్మలమడుగు అధికార పార్టీలో ఆధిపత్య పోరు సన్నగిల్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట ఎమ్మెల్సీ పదవిని ప్రత్యర్థి నాయకునికి ఇవ్వడం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఎన్ని కల్లో లాభించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షమెప్పుడో?

బ్రహ్మసాగర్ లీకేజీ పరిశీలనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

జిల్లాలో శంకు స్థాపనలు చేసిన ప్రాజెక్టులకు మోక్షమెప్పుడో అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌ను సిపిఐ బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం అతిథిభవనంలో తెలుగు గంగ అధికారులతో చర్చించారు. ప్రస్తుతం బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం, పెండింగ్‌లో ఉన్న పిల్ల కాలువలు, చెరువుల ఆయకట్టు కింద ఎంత సాగులో ఉంది అనే తదితర అంశాలపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి తన సొంత జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను గాలికి వదిలేశారని పేర్కొన్నారు. ఏ రోజైనా ప్రాజెక్టు విషయంపై ముఖ్యమంత్రి కేంద్రం వద్ద మాట్లాడిన పాపాన పోలేదని వాపోయారు. ప్రాజెక్టులన్నీ శంకుస్థాపనకే పరిమితం చేశారని చెప్పారు. ఎత్తిపోతల పథకం కింద రూ. 500 కోట్లతో బ్రహ్మసాగర్‌కు వచ్చేలా శంకుస్థాపన చేశారు, కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసినా మళ్లీ నీరు వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చిన్నచూపు తగదన్నారు. ఎక్కడ చూసినా పిల్ల కాలువలు పూర్తి కాలేదని రైతులు లబోదిబో మంటున్నారన్నారు. బ్రహ్మ సాగర్‌కు రక్షణ కూడా కరువైందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. ఓబులేసు, హరినాథ్‌రెడ్డి, ఈశ్వరయ్య కడప జిల్లా సిపిఐ కార్యదర్శి గాలి చంద్ర , నాగ సుబ్బారెడ్డి, బాదుల్లా చంద్రశేఖర్, వీరశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మసాగర్‌ను పరిశీలిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విపిసి వివాదంపై 2వ రోజు త్రిసభ్య కమిటీ విచారణ

హాజరైన డిడి అచ్చెన్న, పెంపుడు జంతువుల పోషకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

వెటర్నరీ పాలి క్లినిక్‌లో (విపిసి) చోటు చేసుకున్న వివాదంపై ఆ శాఖ ఉన్నతాధికారులు నియమించిన నిజనిర్ధారణ కమిటీ విచారణ 2వ రోజు కొనసాగింది. కమిటీ సభ్యులు, అదనపు సంచాలకులు సింహాచలం, రజనీకుమారి, సత్యనారాయణ బుధవారం డిడి డాక్టర్ అచ్చెన్న, పెంపుడు జంతువుల పోషకులను విచారించారు. విపిసిలో ఏం జరిగింది? అధికారుల మధ్య వివాదం ఎందుకు చోటు చేసుకుంది? అని డిడిని అడిగి తెలుసుకున్నారు. పెంపుడు జంతువుల పోషకులను వారి అభిప్రాయలను సేకరించారు. ఐదుగురిని సెరండర్ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని డిడిని అడిగారు. పూర్తి వివరాలను రాతపూర్వకంగా ఇవ్వాలని కమిటీ అధికారులు పేర్కొన్నారు. అనంతరం డిడి డాక్టర్ అచ్చెన్న ప్రజాశక్తితో మాట్లాడుతూ కమిటీ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చానని తెలిపారు. సెరండర్ చేసిన వారిని సస్పెండ్ చేయకపోతే ఈ నెల 27న కలెక్టరేట్ ఎదుట తన కుంటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేస్తానని చెప్పారు. ఏడీ శ్రీధర్‌లింగారెడ్డి మాట్లాడుతూ గతంలో పనిచేసిన చోట డిడి అచ్చెన్నపై ఉన్న ఆరోపణలను కమిటీ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

అధికారిని విచారిస్తున్న త్రిసభ్య కమిటీ సభ్యులు

శంకుస్థాపనలకే పరిమితం : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

టెంకాయలతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కేవలం శంకు స్థాపనలకే సిఎం జగన్మోహన్ రెడ్డి పరిమితమయ్యారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు, పిసిసి డెలిగేట్ బండి జకరయ్య ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండోసారి కడప ఉక్కు పరిశ్రమకు టెంకా య కొట్టడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ బుధవారం కాంగ్రెస్ శ్రేణులు టెంకాయలతో నిరసన తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు టెంకాయలు చూపిస్తూ తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. నాలుగేళ్ల పాలన పూర్తవుతున్న తరుణంలో జగన్‌మోహన్‌రెడ్డి ముందుగా చెప్పిన విధంగా 25 వేల మందికి ఉద్యోగాలు రాక, పరిశ్రమ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. ఎన్నికలు ఒక సంవత్సరం ఉన్న తరుణంలో మళ్లీ శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కడప స్టీల్ ప్లాంట్ వస్తే నేరుగా 25 వేల మందికి పరోక్షంగా లక్ష మందికి ఉపాధి దొరుకు తుందని జిల్లా ప్రజలేగాక రాయలసీమ ప్రజానీకం ఎదురు చూశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, గౌరీ, భరత్, మౌలా, రత్నం పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను బలపరచాలి : సిపిఎం

పోరుమామిళ్ల టౌన్ : సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఉద్యమాలను బలపరచాలని సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సిపిఎం కార్యకర్తలతో కలిసి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం నిర్వహించే ఉద్యమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రైతు, కార్మిక, వ్యవసాయకార్మిక, మహిళ ,దళిత, బలహీన వర్గ, యువత, విద్యార్థి సమస్యలపై నిరంతరం సిపిఎం పోరాడుతోందని తెలిఆపరు. మీరిచ్చే ప్రతి రూపాయీ ప్రజా ఉద్యమానికి ఖర్చు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడుతోందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్. గౌసియ బేగం, వరలక్ష్మమ్మ, రవి, రత్నం, సిద్ధమ్మ, ఓబులమ్మ, గుండా శ్రీనివాసులు, లక్షుమ్మ పాల్గొన్నారు

అక్రమ రవాణా పట్ల అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - కడప

అక్రమ రవాణా పట్ల బాలికలకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు, వన్ స్టాప్ సెంటర్ అధికారి అశ్విని అన్నారు. అక్రమ రవాణాను నిరోధించేందుకు ఐసిడిఎస్ అధికారులకు, తహశీల్దార్‌కు, 1098, 100లకు ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. బుధవారం స్టెప్ ఆధ్వర్యంలో జడ్‌పి ఉన్నత పాఠశాలలో 'దిశా చట్టం, మహిళలు, బాలికల అక్రమ రవాణా' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్భయ చట్టం ప్రకారం రెండు నెలలు దర్యాప్తు, తరువాత శిక్ష పడుతుందని చెప్పారు. దిశ చట్టం ప్రకారం 14 రోజుల్లో దర్యాప్తు, విచారణ పూర్తయిన 21 రోజుల్లో శిక్ష పడుతుందని తెలిపారు. పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించి కేంద్రం పోక్సో చట్టం ప్రభుత్వం తెచ్చిందని చెప్పారు. ప్రకారం మూడేళ్ల నుంచీ ఏడేళ్ల వరకూ శిక్ష ఉంటుంది అన్నారు. అక్రమ రవాణా నిరోధక చట్టం- 1956 ప్రకారం బాలికలను, మహిళలను అనైతికంగా అక్రమ రవాణా చేసి వ్యభిచార గృహాల్లో వ్యభిచారం చేయించడం చట్టరీత్యా నేరం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల బాల బాలికలు దాదాపు 160 మందితో పాటు ప్రధానోపాధ్యాయురాలు కె. శోభారాణి, దిశా పోలీస్ స్టేషన్ నుంచి ఎస్. అహమద్‌వలి, ఎస్. టిప్పు సుల్తాన్, ఎస్. పుష్పలత, కె. పావని, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఉక్కు'ను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జమ్మలమడుగు మండలంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కు భూమి పూజ చేయడాన్ని డివైఎఫ్ఐగా స్వాగతిస్తున్నామని, నిర్ణీత సమయంలో ఇప్పుడైనా ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ కోరారు. బుధవారం పాతబస్టాండ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కడప ఉక్కు పరిశ్రమ ఈ ప్రాంత ప్రజల కల అన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అని వచ్చి ఇప్పటి వరకు శిలాఫలకాలు వేస్తున్నారు.. వెళ్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జె ఎస్ డబ్ల్యు ప్రైవేటు భాగస్వామ్యంతో భూమి పూజ చేశారని తెలిపారు. భూమి పూజ కే పరిమి తం చేస్తే ఉపయోగం ఉండదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఉక్కు పరిశ్రమకు నిధులు రాబట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని కొండపేటలో బుధ వారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని విశేష స్పందన లభించింది. కీ.శే. పెడబల్లి సుబ్బారెడ్డి, కీ.శే. పెడబల్లె శివారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే కొండపేట బంగ్లాలో నిర్వహించిన శిబిరానికి 300 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ జిగీష (ఆర్థమాలజిస్ట్), డాక్టర్ శ్రావణి(ఆర్థమాలజిస్ట్) వెంకటేశ్వర్లు , అఖిల ఆప్టొమాలజిస్ట్ నేతృత్వంలో ఎల్ఈడి బోర్డ్స్, విజన్ బోర్డ్స్, ఏ ఆర్ మిషన్, ట్రైబ్ బాక్సులు, కంప్యూటర్‌లలో కంటికి సంబంధించిన అదునాత టెక్నాలజీతో ప్రజలకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు నిర్వహించి, అవసరమైన వారికి పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని క్యాంపు కో-ఆర్డినేటర్ అమర్‌నాధరెడ్డి తెలియజేశారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పెడబల్లి సుధాకర్ రెడ్డి ,శ్రీధర్‌రెడ్డిలు భోజన వసతి ఏర్పాటు చేశారు. శిబిరానికి ముఖ్య అతిథులుగా మండలంలోని పలువురు వైసిపి, టిడిపి, కాంగ్రెస్, బిజెపి నాయకులు హాజరయ్యారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఐదేళ్ల ప్రణాళికతో సిద్ధం కావాలి

ప్రజాశక్తి -కడప అర్బన్

విశ్వవిద్యాలయ ప్రగతి కోసం ఐదేళ్ల ప్రణాళికతో సిద్ధం కావాలని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య అన్నారు. బుధ వారం విశ్వవిద్యాలయం ఆర్ట్స్ బ్లాక్ లోని సెమినార్ హాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు, వివిధ విభాగాల, సెల్ లా సమన్వయకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచించిన మేరకు విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రణాళికను ప్రతి విభాగం నుంచి తయారు చేయాలని సూచించారు. అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎ.జి. దాము మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధి ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను విభాగాల వారీగా వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, సంచాలకులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు, చైర్మన్లు, శాఖల అధిపతులు సమన్వయకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎ.క్యూ. జవ్వాద్

పర్యావరణానికి పచ్చదనం అవసరం

ప్రజాశక్తి - కడప అర్బన్

పర్యావరణానికి పచ్చదనం ఎంతో అవసరమని ఫాతిమా వైద్య కళాశాల గౌరవ కార్యదర్శి ఎ.క్యూ. జవ్వాద్ పేర్కొన్నారు. బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫాతిమా వైద్య కళాశాలలో 400 పైబడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ మరాజా, ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ మనోహరరెడ్డి, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విమాన సర్వీసులు వినియోగించుకోవాలి

కడప : కడప విమానాశ్రయం సర్వీసులను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కడప ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శివప్రసాద్ తెలిపారు .కడప వయా హైదరాబాద్ నుంచి గోవా, తిరువనంతపురం, మధురై, భువనేశ్వర్, రాజమండ్రి, రాయపూర్, ఇండోర్, జబల్‌పూర్, ముంబై, చండీగర్, వారణాసి, జైపూర్, సూరత్, రాంచీ, ఢిల్లీ వెళ్లవచ్చన్నారు. అలాగే కడప వయా చెన్నై నుంచి వడోదర, కోయంబత్తూరు, మధురై, కోల్‌కతా, అహ్మదాబాద్, మైసూరుకు విమాన సర్వీసు ఉందని తెలిపారు. కడప వయా బెంగళూరు నుంచి తిరుచిరాపల్లి, ఉదయ్‌పూర్, హుబ్లీ, లక్నోలకు విమానాలు రాకపోకలు సాగిస్తున్నారు. కడప -హైదరాబాద్ విమాన సర్వీసు ప్రతిరోజు, కడప-విజయవాడ సోమ, బుధ, శుక్ర, ఆదివారం, చెన్నై-కడప సోమ, బుధ, శుక్ర, ఆదివారం, కడప బెంగూళ్లు-కడప మంగళ, గురు, శని వారం, కడప-విశాఖ పట్నం మంగళ, గురు, శనివారాలుంటాయని చెప్పారు.

తేక్వాండో సౌత్ జోన్‌లో విద్యార్థికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి- కడప అర్బన్

తిరుపతి విశ్వం విద్యాసంస్థల్లో ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించిన టెంపుల్ ఆఫ్ తేక్వాండో భారత్ ఫస్ట్ ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నగరపాలక ఉర్దూ బాలు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి రెండు గోల్డ్ మెడల్ సాధించారు. జంషీర్ మాస్టర్ కృషి ఎంతో అభినందనీయమని 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ రావు అన్నారు. బుధవారం నగరపాలక ఉన్నత పాఠ శాలలో అఫ్జల్‌బాషాను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కలిముల్లా ఆధ్వర్యంలో అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చాంద్ బాషా, ఉపాధ్యాయులు ఇలియాస్ బాషా, ఖాదర్ బాషా, మహబూబ్ బాషా, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, అయుబ్ పాల్గొన్నారు.

విద్యార్థి సంక్షేమ విభాగ డీన్‌గా ఆచార్య పద్మ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగ డీన్‌గా ఆచార్య పుత్త పద్మను నియమిస్తూ విసి ఆచార్య జింక రంగ జనార్దన్ ఉత్తర్వులు జారీచేశారు. ఎంబిఎ విభాగ సహ ఆచార్యులు డాక్టర్ పి. సరిత ఈ బాధ్యతలను ఇదివరకు చూసేవారు. ఆ స్థానంలో నూతనంగా నియమితులైన ఆచార్య పద్మ ఆంగ్ల శాఖ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా, హ్యుమానిటీస్ డీన్‌గా పనిచేశారు.

సిఎండిని కలిసిన యుఇఇయు నాయకులు

కడప అర్బన్ : అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ సిఎండి సంతోషరావును యుఇఇయు నాయకులు కోరారు. బుధవారం సిఎండి ఛాంబర్‌లో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2014 జూనియర్ లైన్‌మెన్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పెయిడ్ హాలిడేస్ చెల్లించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టు ప్రమోషన్ పద్ధతిలో భర్తీ చేయాలని పేర్కొన్నారు. కోదండరామ సబ్ స్టేషన్ ఒంటిమిట్టలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పదహారు నెలలు వేతనం చెల్లించాలని కోరారు. చనిపోయిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సీఎండి సానుకూలంగా స్పందించి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్.డి)ని ఆదేశించారు. సిఎండిని కలిసిన వారిలో సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, డిస్కాం అధ్యక్షులు యన్. శివ శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.నాయబ్ రసూల్, కడప జిల్లా అధ్యక్షులు బి.నాగ సుబ్బయ్య ఉన్నారు.

నేటి నుంచి వైవీయూ డిగ్రీ పరీక్షలు

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ మొదటి మూడవ సెమిస్టర్ల విద్యార్థులకు పరీక్షలు ఈ నెల 16 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే ఈ పరీక్షలకు 30,218 మంది విద్యార్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని 79 కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు 57 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాస్తారని పేర్కొన్నారు. విద్యార్థులందరూ హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులు తమ వెంట తప్పకుండా తెచ్చుకోవాలని తెలిపారు.

నిందితుడిని వెంటనే ఉరి తీయాలి

కడప అర్బన్ : ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అంధురాలిపై రాజు అనే మానవ మృగం అత్యాచారం చేసి ఆపై హత్య చేయడం చాలా దుర్మార్గమని, వెంటనే అతని ప్రభుత్వం ఉరితీయాలని ప్రజా,విద్యార్థి సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ సర్కిల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయవాడ తాడేపల్లి లోని అంధురాలైన యువతిపై కిరాచకుడు అత్యాచారం చేసి దారుణంగా చంపారని తెలిపారు. దీనిని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖండిస్తోందని చెప్పారు. బాధితురాలి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మానసిక వికలాంగులు, మహిళల పై దాడులు, అత్యాచారం చేసి చంపడం పెరిగిపోయాయని తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, ఎం ఎస్ పి నాయకులు మాతయ్య, తెలుగుదేశం పార్టీ వికలాంగుల రాష్ట్ర అధికార ప్రతినిధి దాది శ్రీను, నగర అధ్యక్షుడు ప్రసాద్, విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ జయవర్ధన్, పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ఎంఆర్ పిఎస్ నాయకులు గంగులయ్య, బి.ఓబయ్య, ఆరిపుల్లా, వికలాంగుల పాల్గొన్నారు.

సమాజ ప్రయోజనమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

కడప అర్బన్ : జాతీయ సేవా పథకంలోని ప్రతి ఒక్కరూ సమైక్యంగా పనిచేయడం ద్వారా సమాజ ప్రయోజనాలను నెరవేర్చవచ్చని పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. కృష్ణారెడ్డి తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో యువత భాగస్వామ్యం అనే అంశంపై జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్‌కు మూడు రోజుల శిక్షణా తరగతులు వైవీయూ ఎన్ఎస్ఎస్, చెన్నై రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్యకే కృష్ణారెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో యువతను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎడారికరణ నేపథ్యంలో భవిష్యత్తులో జల చక్రం సమతుల్యత కోల్పోయి నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. వైవీయూ జాతీయ సేవ పథకం సమన్వయకర్త ఎన్. వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన వారు యువతను భాగస్వామ్యం చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ పూర్వ సమన్వయకర్త ఆచార్య మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లలో సేవా తత్పత్తి పెరిగేలా వాళ్ళల్లో ప్రేరణ నింపాలన్నరు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన సిఎం జగన్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం నూతన వధూ వరులను ఆశీర్వదిం చారు. జమ్మలమడుగు నుంచి హెలికాప్టర్ ద్వారా పులి వెందులలోని భాక రాపురం చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గానా ఎస్సీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకున్నారు. మండ లంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బలరాంరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఆయన హాజరయ్యారు. అశ్విని, రామతేజరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. 20 నిమిషాలపాటు అక్కడే ఉండి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా కడపకు చేరుకుని ప్రత్యేక విమానంలో అమరావతికి బయల్దేరారు. కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్ విజయ్ రామరాజు, ఒఎస్‌డి పాడా డి.అనిల్‌కుమార్‌రెడ్డి, పలువురు శాసనసభ్యులు, నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఎస్‌పి అన్బురాజన్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం వైఎస్ జగన్

నేడు ముద్దనూరు మండల సమావేశం

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో గురువారం ఉదయం ఎంపిపి ప్రదీప్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయం, పారిశుధ్యం, తాగునీరు, ఉపాధి, వైద్య, విద్య, రోడ్లు, గృహాలు వంటి అంశాలపై చర్చించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా కల్వరి శిలువగిరి వార్షికోత్సవం

ప్రజాశక్తి - ముద్దనూరు

మాట్లాడుతున్న పాస్టర్ దేవసహాయం

కల్వరి శిలువగిరి పదవ వార్షికోత్సవాన్ని బుధవారం స్థానిక ఎల్ఎం కాంపౌండ్‌లోని సిఎస్ఐ చర్చి రెవరెండ్ పాస్టర్ దేవసహాయం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ముద్దనూరు–జమ్మలమడుగు రహదారిలోని పులికోన ఘాట్ సమీపంలో ఉన్న సీయోను కొండ కల్వరి శిలువగిరి వద్ద దేవసహాయం ప్రత్యేక ప్రార్థనా కూటమి నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులుగా ప్రెస్బిటర్ ఇన్‌ఛార్జిలు రెవరెండ్ పాస్టర్ విశ్వమోహన్, రవికుమార్ శిలువ, సీయోను కొండ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథులుగా ఆర్‌టిపిపి ఎఇలు శ్యామ్సన్, కుమార్ పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు ప్రత్యేక పాటలు పాడి అలరించారు. కార్యక్రమంలో సర్పంచు సరళ, క్రైస్తవులు, ఎల్ఎంసి యూత్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు మేలు జరగాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

యువత, నిరుద్యోగులకు మేలు జరిగే వ్యక్తులను పట్టభద్రులు ఎన్నుకోవాలని టిడిపి సీనియర్ నేత యనమల తులసిరెడ్డి సూచించారు. స్థానిక పార్టీ కార్యాల యంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఎంతమంది ఉన్నా అందులో నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై యువతకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకునే వ్యక్తులకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందన్నారు. వారి గురించి శాసనమండలిలో బలంగా మాట్లాడగలిగే వ్యక్తి టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు ఆలోచించి రాంగోపాల్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాలని కోరారు. ఈ ఎన్నికతోనే వైసిపికి గుణపాఠం చెప్పి 2024 అసెంబ్లీ ఎన్నికలకు టిడిపి తరుపున స్వాగతం పలకాలని కోరారు.

మాట్లాడుతున్న తులసిరెడ్డి

డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి - లింగాల

డెంగీ వ్యాధి పట్ల గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సుభాషిణి సూచించారు. మండలంలోని పార్లపల్లి గ్రామంలో బుధవారం పులి వెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పర్య టించారు. ఈ సంద ర్భంగా ఆయన మురికి కాలువ వద్ద ఫీవర్ లారా సర్వే నిర్వహిం చారు. నీరు నిల్వ ఉన్న తొట్లల్లో అబిట్ ద్రావ ణాన్ని చల్లించారు. వైద్యాధికారి సుభాషిణి మాట్లాడుతూ జ్వరాలు ఉన్నట్లయితే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమతెరలు వాడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నీటి తొట్టిలో ద్రావణాన్ని కలుపుతున్న వైద్య సిబ్బంది

క్రైం కార్నర్

170 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

170 బస్తాలు రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్స్ రామకృష్ణ, శ్రీనివాసులు తెలిపారు. ఆ మేరకు వారు మాట్లాడుతూ బుధవారం రాబడిన సమాచారం మేరకు పట్టణంలోని పెద్ద పసుపుల రోడ్డులో ఉన్న రమణారెడ్డి పాత మిల్లులో మోరగుడి గ్రామానికి చెందిన శివప్రసాద్ అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి రవాణా చేయడానికి సిద్ధం చేసుకుని ఉన్నాడన్నారు. ఆ మిల్లుపైన దాడి చేసి శివప్రసాద్ ఆధీనంలో ఉన్న 170 బస్తాలు పంచాయతీల సమక్షంలో సీజ్ చేసి స్థానిక జమ్మలమడుగు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో కడప విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్ సభ్యులు, అసిస్టెంట్ జియాలజిస్ట్, హెడ్ కానిస్టేబుల్ జనార్దన్‌రావు, కానిస్టేబుల్ హరినాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జమ్మలమడుగు డివిజన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ ఎల్.వరదకిషోర్‌రెడ్డి, స్థానిక వీఆర్వోలు పాల్గొన్నారు.

అధికారులు సీజ్ చేసిన రేషన్ బియ్యం బస్తాలు

జిందాల్‌తో జిల్లా ముఖ చిత్రం మారబోతోంది

- ఎంపీ వై.ఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జిందాల్ ఉక్కు పరిశ్రమతో జిల్లా ముఖచిత్రం మారబోతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సున్నపురాళ్లపల్లె కన్నెతీర్థం వద్ద జెఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో బుధవారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, జెఎస్‌డబ్ల్యు చైర్మన్ సజ్జన్ జిందాల్ భూమిపూజ చేశారు. అనంతరం రాగి, వేప మొక్కలను నాటారు. ముందుగా ప్రభుత్వ సెక్రటరీ కరికాల వల్లభన్ మాట్లాడారు. అనం తరం ఎంపీ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక సిఎం, జిందాల్‌తో సాకా రమైందన్నారు. వేల సంఖ్యలో ఉపాధి అవకా శాలు రాబోతున్నాయన్నారు. సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు చరిత్రలోనే కాదు.. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో రాసుకునే పుస్తకం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజల్లో మార్పు రావాలని నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన చేస్తే.. అది అర్థాంతరంగా ఆగిపోయిందన్నారు. అనంతరం వచ్చిన పాలకులు పట్టించుకోలేదన్నారు. వైఎస్ ఆర్ తనయుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉక్కు సంకల్పంతో భూమిపూజ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రికి పులివెందుల ఒక కన్ను, జమ్మలమడుగు మరో కన్ను అన్నారు. ఇండియాలోనే నెంబర్ వన్ స్టీల్ ప్లాంటు అయిన జిందాల్‌ను తీసుకురావడం అభినందనీ యమన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల భారీ సంఖ్యలో జనాలు రాకుండా అడ్డు కోవడంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్టీల్ ప్లాంట్‌కు ఏడున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్త రోడ్డు వద్ద ఒక చెక్ పోస్ట్, సున్నపురాళ్లపల్లె గ్రామం వద్ద మరో చెక్‌పోస్టు, కన్నెతీర్థం ఎంట్రన్స్‌లో డిఎస్‌పి, సిఐల ఆధ్వర్యంలో చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. గేట్ పాసులు ఉంటేనే లోపలికి పంపించేలా చర్యలు తీసుకున్నారు. సభ మందిరంలో దాదాపు 500 మందితో కుర్చీలను ఏర్పాటు చేశారు. ప్రజలు, అధికారులు, పోలీసులతో కలిసి 1200 నుంచి 1500లోపు జనాలు ఉంటారని సమాచారం. కార్యక్రమం ముగిసిన వెంటనే భోజనాలు ఏర్పాటు చేశారు. తిరుగు ప్రయాణంలో పోలీసులు వాహనాలు అందుబాటులో లేక ఇబ్బంది పడుతూ వెళ్లవలసి వచ్చింది. అయితే జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు చక్కగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, గిరిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మార్బుల్ శీను, కో–అప్షన్ సభ్యులు లక్షుమయ్య, దేవిరెడ్డి మహేశ్వరరెడ్డి, కన్నెలూరు గురుమూర్తి యాదవ్, సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

బట్టీలను తొలగించకపోతే చర్యలు

బట్టీ యాజమానులతో మాట్లాడుతున్న తహశీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి

పజాశక్తి - వేంపల్లె

ముతుకూరు గ్రామంలో ఉన్న బొగ్గుల బట్టీలను తొలగించకపోతే చర్యలు తీసుకుంటామని తహశీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. బొగ్గుల బట్టీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బుధవారం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, పోలీసులతో కలిసి తహశీల్దారు బొగ్గుల బట్టీలను పరిశీలించారు. కాలుతున్న బట్టీలను నీటితో ఆర్పేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ బొగ్గుల కోసం తెచ్చిన కలపను దూర ప్రాంతానికి తరలించాలని బట్టీ యజమానులను ఆదేశించారు. ముతుకూరు గ్రామంలో ఇక మీదట బొగ్గుల బట్టీలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదన్నారు. వీటిని తొలగించాలని కోరారు. బట్టీల ద్వారా వచ్చే పొగ వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. కలపతో బొగ్గుల కాల్చే విధానాన్ని విడనాడాలన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మూర్తి, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటాం

ప్రజాశక్తి - వేంపల్లె

ఆపదలో ఉన్న టిడిపి కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రారెడ్డి అన్నారు. వేంపల్లెలోని టిడిపి నాయకుడు కాటా రామయ్య ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని బుధవారం బిటెక్ రవీంద్రారెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి సహకారం కావాలన్నా తాను ముందుంటానని పేర్కొన్నారు. సమస్యలను తన దృష్టికి తేవాలని కోరారు. కార్యకర్తలను ఆదుకునేందుకు అధిష్టానంతో చర్చిస్తానని తెలిపారు. టిడిపి బలోపేతానికి కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, ఎద్దుల శేషారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, పాపిరెడ్డి, వీరభద్ర, డక్కా రమేష్, మైనార్టీ జిల్లా కార్యదర్శి పూల అల్లాబక్షు, గోగుల మల్లికార్జున, గోగుల మారుతి, నజీర్, రామాంజనేయులు, ఈశ్వరయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.


కాటా రామయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రారెడ్డి

ప్రజలను మోసం చేస్తున్న జగన్ : టిడిపి

విలేకరులతో మాట్లాడుతున్న లింగారెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని టిడిపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం లింగారెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఒకే ముఖ్యమంత్రి ఒకే స్టీల్ ప్లాంట్‌కు రెండుసార్లు శంకుస్థాపన చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. 2019లో జగన్ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన చేసినప్పుడు మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామని, రూ.15 వేల కోట్లు పెట్టుబడితో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారన్నారు. బుధవారం శంకుస్థాపన కార్యక్రమంలో జిందాల్ మొదటి దశ 36 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పగా, ముఖ్యమంత్రి 24 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మొదటి దశ 24 నెలల్లో, రెండవ దశ అయిదేళ్లల్లో పూర్తి చేస్తామని జగన్ చెప్పారన్నారు. అసెంబ్లీ ఎన్నికలు 13 నెలలు ఉండగా ఎన్నికల తర్వాత కూడా తమరు ముఖ్యమంత్రిగా ఉంటారా అన్నారు. రెండవ దశ చెప్పిన అయిదేళ్లకు రెండు ఎన్నికలు అయిపో తాయన్నారు. స్టీల్ ప్లాంటును జిందాల్ కంపెనీకి అప్పజెప్పడంలో మతలబు ఉందన్నారు. క్విడ్‌ప్రోకో (నీకిది నాకది) జిందాల్‌కు రామాయపట్నం పోర్టులో రెండు బెర్తులను కేటాయించడం ఒక కుంభకోణం కాదా అన్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, బుసిరెడ్డి, సోఫా రాజా, సిద్దయ్య, పాల్గొన్నారు.

శంకుస్థాపన, భూమిపూజలకు విలువ లేదు : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో శంకుస్థాపన, భూమిపూజలకు విలువ లేకుండా పోయిందని పిసిసి మీడియా సెల్ చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తులసిరెడ్డిని మాజీ పిసిసి అధ్యక్షుడు శైలాజానాథ్ కలిశారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ సాధారణంగా ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేస్తే ఆ పనులు నిర్ణీత సమయానికి పూర్తయి ప్రారంభోత్సవాలకు నోచుకుంటాయని తెలిపారు. జగన్ పాలనలో చాలా పనులు శంకుస్థాపనలకే పరిమితమైనట్లు తెలిపారు. ప్రచార కార్యక్రమాల్లా మారాయని విమర్శించారు. దేవుని కడప చెరువును హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని నిర్ణయించి రూ.55 కోట్లు కేటాయించారని,. ఏడాది దాటినా ఉలుకుపలుకూ లేదన్నారు. రూ.30 కోట్లతో బుగ్గవంక సుందరీకరణ పనులు ముందుకు సాగడం లేదన్నారు. ఉత్తిత్తి శంకుస్థాపనలు చేసి ప్రజలను నమ్మించి మోసం చేయవద్దని జగన్‌రెడ్డిని తులసిరెడ్డి కోరారు. మూడు రాజధానులు అనేవి మిస్ కమ్యూనికేషన్ అని న్యాయ రాజధాని, శాసన రాజధాని అనేవి ఉండవని బెంగళూరులో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చెప్పారన్నారు. సిఎం, ఆర్థిక మంత్రి వీరిలో ఎవరూ ఖచ్చితమో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, చెన్నకేశవ, సుబ్రమణ్యం, ఉత్తన్న పాల్గొన్నారు.


పిసిసి మాజీ అధ్యక్షులు శైలాజానాథ్‌ను సన్మానిస్తున్న తులసిరెడ్డి

నేటి నుంచి బుడ్డ శనగలు కొనుగోలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గురువారం నుండి బుడ్డ శనగలు కొనుగోలు చేయనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మార్క్‌ఫెడ్, నాఫెడ్, డిసిఎంఎస్ సంస్థల ఆధ్వర్యంలో బుడ్డ శనగలు కొనుగోలు చేస్తారన్నారు. ప్రతి రైతు పుల్లలు, బుడ్డలు, మట్టి పెల్లలు, రాళ్లు, దుమ్ము, ధూళి లేకుండా ఇంటి దగ్గరే శుభ్రం చేసుకుని తీసుకురావాలన్నారు. తప్పకుండా నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు, క్వింటాకు రూ.5,335,00గా ప్రభుత్వం ధర నిర్ణయించిందని పేర్కొన్నారు. ఆ ప్రకారం కొనుగోలు చేస్తారన్నారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా సంచులు కూడా ఏర్పాటు చేసిందని తెలిపారు. తెచ్చిన సంచులను వెనక్కి తీసుకెళ్లవచ్చన్నారు. ఈ అవకాశాన్ని శనగ రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనగల కొనుగోలుకు అధికారులతో మాట్లాడి అన్ని విధాలా సహకరించిన ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి, పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్

ఆగిపోయిన పనులు వేగవంతం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న అన్నదాన సత్రానికి సంబంధించి ఆగిపోయిన పనులను వేగవంతం చేశారు. టిటిడి కళ్యాణమండపం సమీ పంలో నూతనంగా 25 సెంట్లలో అన్నదాన సత్రాన్ని గతేడాది నిర్మిం చిన విషయం తెలిసిందే. అల్లాడుపల్లె సర్పంచు జిసి కిషోర్ కుమార్‌రెడ్డి, లక్ష్మీపేట కర్నాటి చంద్ర మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులు శివరాత్రి సందర్భంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గోడలకు టైల్స్ వేస్తున్నారు. అన్నదాన సత్రం నిర్మాణాన్ని పూర్తిగా దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దేవస్థాన సిబ్బంది, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల సహకారంతో నిర్మాణాన్ని ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ఇందుకు జిల్లాలోని దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. నంద్యాలకు చెందిన శ్రీకరం రాజశేఖర్, శ్రీనివాసులు అన్నదానసత్రానికి రూ.5లక్షలు వితరణ చేశారని వివరించారు. శివరాత్రికి అన్నదాన సత్రాన్ని భక్తులకు అన్నివిధాలా అందుబాటులోకి తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

భవనానికి టైల్స్ అతికిస్తున్న కూలీలు

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్సీ రమేష్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ బుధవారం కలిశారు. జమ్మలమడుగు సమీపంలో ఉక్కు కర్మాగారానికి భూమిపూజ చేసేందుకు సిఎం విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి విష యాలపై చర్చించినట్లు రమేష్‌యాదవ్ తెలిపారు. ఉక్కు కర్మాగారం వల్ల జమ్మలమడుగు, ప్రొద్దు టూరు ప్రాంతాలు స్టీల్ సిటీగా తయారవుతాయని తెలిపారు. దీని అను బంధంగా ఇతర చిన్నపాటి పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కడపలో యాదవ్ భవన్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవ్ భవన్ శంకుస్థాపనకు రావాలని సిఎంను ఆహ్వానించినట్లు తెలిపారు. కడపలో త్వరలో నిర్మించనున్న బిసి భవన్ వివరాలు సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లానన్నారు.

సిఎం జగన్‌తో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

సిబిఐ విచారణను కోరాను : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్‌బాబు, ప్రొద్దటూరు టిడిపి నాయకులు తనపై పలు ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని, తన సచ్చీలతను నిరూపించుకునేందుకు సిబిఐ విచారణ కోరుతున్నానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. విశాఖపట్నంలోని సిబిఐ కార్యాలయానికి వెళ్లి స్వయంగా అందజేసినట్లు తెలిపారు. లోకేష్ రెండు సార్లు ప్రొద్దుటూరుకు వచ్చినప్పుడు తాను పలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం, ఇసుక మాఫియా, అక్రక మద్యం తయారీ, భూకబ్జా, దొంగనోట్ల తయారీ వంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు చేశారన్నారు. తనపై చేసిన అన్ని ఆరోపణలపై దమ్ముంటే సిబిఐ విచారణకు సిద్ధమా అని స్థానిక టిడిపి నాయకులు సవాల్ విసిరానని పేర్కొన్నారు. లోకేష్‌పై పరువు నష్ట దావా కూడా వేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని టిడిపి ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వివేకానంత క్లాత్ మార్కెట్‌లో బుధవారం ఆయన ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అవినీతి పాలనలో వస్త్ర వ్యాపారులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. గతంలో పెళ్లిళ్ల సీజన్‌లో వ్యాపారం గిట్టుబాటయ్యేదని, వివాహాది శుభకార్యాలకు జువెల్లర్స్, వస్త్ర, వ్యాపార రంగాలు కళకళలాడేవన్నారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదంటున్నారు. వ్యాపారం ముందుకు సాగడం లేదన్నారు. కార్యక్రమంలో గంటసాల వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాజుపాలెం మండలం కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, పల్లా అంజిబాబు, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, మెరువా మూర్తి, కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపారులతో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

ప్రజాశక్తి - ఖాజీపేట

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్ నియంత్రికలు(ట్రాన్స్‌ఫార్మర్లు) ఏర్పాటు చేసిన చోట ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో అవి ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ నియం త్రికలు తక్కువ ఎత్తులో ఉండడం, రహదారుల పక్కనే ఏర్పాటు చేయ డంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ప్రజలు భయాం దోళన చెందు తున్నారు. స్థానిక కోటంగురువాయపల్లెలో ఒక్కిలేరు వాగుకు సమీపంలో వెంకటేశ్వర ఆలయానికి వెళ్లే దారికి పక్కగా ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికకు రక్షణగా కంచె ఏర్పాటు చేయలేదు. స్థానిక సొసైటీ కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రిక ఇళ్లకు సమీపంలోనే ఉంది. ఈ నియంత్రిక అందే ఎత్తులో ఉండడం వల్ల స్థానికులు భయాందోళన చెందు తున్నారు. విద్యుత్ నియంత్రికను మార్పు చేసి మరోచోట ఏర్పాటు చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నియంత్రికల చుట్టూ రక్షణగా కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వక్కిలేరు వాగు వద్ద రక్షణలేని విద్యుత్ నియంత్రిక

మంత్రి రోజాకు తవ్వా రచనలు అందజేత

రోజాకు పుస్తకాలు అందజేస్తున్న తవ్వా వెంకటయ్య

ప్రజాశక్తి - చాపాడు

ఎపి పర్యాటక శాఖ మంత్రి రోజాకు డాక్టర్ తవ్వా వెంకటయ్య తను రచించిన రాయలసీమ తొలి తరం కథలు, ఇతర పుస్తకాలను విజయవాడలోని అమె స్వగహంలో బుధవారం అందజేశారు. రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యుడిగా ఆయన మంత్రి రోజాను కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార భాషా సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మస్తానమ్మ, అధికార భాషా సంఘం సభ్యులు కత్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.